# అరుదైన అవకాశం

## బిగ్‌బ్యాంగ్ పరిశోధనల్లో జిల్లా శాస్త్రవేత్త

**(న్యూస్‌టుడే - అనకాపల్లి, మునగపాక)**

'బిగ్‌బ్యాంగ్ ప్రయోగంలో పాల్గొనే అరుదైన అవకాశం నాకు లభించింది. ఇందులో పాల్గొనడం నా అదృష్టం. తొలి అంకం విజయవంతం కావడం ఎంతో ఆనందంగా ఉంది' అని శాస్త్రవేత్త భీశెట్టి సత్యనారాయణ అన్నారు. జిల్లాలోని మునగపాక మండలం నాగులాపల్లికి చెందిన సత్యనారాయణ ముంబైలో గల టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చి సెంటర్‌లో గత మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నారు. ముంబైలో ఉన్న ఆయన గురువారం రాత్రి 'న్యూస్‌టుడే'తో ఫోనులో మాట్లాడారు. ఈ పరిశోధనల్లో భారత దేశం నుంచి దాదాపు 200 మంది పాల్గొన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తానొక్కడినే పాల్గొన్నట్లు పేర్కొన్నారు. భౌతిక శాస్త్రంలో ఇది మైలురాయి అని అన్నారు. గతంలో ఇటువంటి పరిశోధనలు ప్రపంచంలో ఎక్కడా జరగలేదని వివరించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన సంస్థని అన్నారు. బిగ్ బ్యాంగ్ ప్రయోగంలో గత 18 ఏళ్లుగా తాను పాల్గొంటున్నానన్నారు. ఈ ప్రయోగం వల్ల ఎటువంటి నష్టం ఉండదని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. పది మిలియన్ సంవత్సరాల క్రితం సృష్టి మొదలైందని చెప్పారు. ఆనాడు సృష్టి ఎలా ఉండేదో తెలుసుకోవచ్చని చెప్పారు.



**కుటుంబసభ్యులతో సత్యనారాయణ**